


# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

బుధవారం, 27 డిసెంబర్ 2023 8 పేజీలు


## వైద్యసిబ్బందిసమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవు. డిఎం అండ్ హెచ్ ఓ

### -నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, సందర్శించిన జిల్లావైద్య అధికారి

### సూర్య కథ దానికి స్పందన



**నేరడిగొండ డిసెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్.**

వైద్య సిబ్బంది సమయపాలన పాటించకుంటే,శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని,డిఎం.అండ్. హెచ్ ఓ.డాక్టర్ నరేందర్ రాథోడ్,సూచించారు. మంగళవారం సూర్య పత్రికలో వచ్చిన, డాక్టర్ సమయానికి లేక ఇబ్బందులు పడ్డ నిండు గర్భిణి,అనే కథనానికి స్పందించిన జిల్లా ఉన్నతాధికారి. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆకస్మికతనిఖీ చేపట్టారు.రోజువారి అవుట్ పేషెంట్ రిజిస్టర్ తోపాటు సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు.చికిత్స లో ఉన్న రోగిని అడిగి అందిస్తున్న చికిత్స పట్ల అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆరోగ్య కేంద్రానికి,వచ్చే రోగులకు మెరుగైన చికిత్స, అందించాలని సూచించారు. వైద్య సిబ్బంది,తప్పకుండా సమయపాలన పాటించాలని అన్నారు. లేనిపక్షంలో శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వైద్యుడు ఎండి సద్దాం తో మాట్లాడుతూ. తమపై గతంలో కూడా ఫిర్యాదులు చాలా వచ్చాయన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే,తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయన వెంట మండల సూపర్వైజర్ రామ్ నరేష్ వైద్య సిబ్బంది ఉన్నారు.




## ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**ఆసిఫాబాద్ ప్రతినిధి 26 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆర్ డి ఓ లు కదం సురేష్, కాసబోయిన సురేష్ లతో కలిసి జిల్లా అధికారులు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, నాయబ్ తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 28 నుండి జనవరి 6, 2024 తేదీ వరకు జిల్లాలోని గ్రామాలు, మున్సిపాలిటీలలో నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులందరూ సమన్వయంతో విజయవంతం చేయాలని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు చేయడం కొరకు మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలపై దరఖాస్తులు స్వీకరించాలని, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో దరఖాస్తుల స్వీకరణ కొరకు కౌంటర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో 2 బృందాలను ఏర్పాటు చేసి 2 బదిలీల వారీగా గ్రామసభలు నిర్వహించాలని, ప్రతి బృందంలో 10 మంది అధికారులు ఉంటారని, దరఖాస్తులు స్వీకరణకు ముందు రోజే గ్రామాలలో టామ్ టామ్ ద్వారా ప్రజలందరికీ తెలియజేయాలని, అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .



## సింగరేణి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

### -జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,26,సూర్య మేజర్ న్యూస్:**



తెలంగాణకే తలమానికమైన సింగరేణిలో ఈ నెల 27న జరుగనున్న పోలింగ్ సందర్భంగా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని శ్రీరాంపూర్ ఏరియా ప్రాంతంలో జరుగనున్న ఎన్నికల ఏర్పాట్లు, కౌంటర్ కేంద్రాన్ని డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్, చెన్నూర్ ఎ.సి.పి. మోహన్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములు, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జి.ఎం. సంజీవరెడ్డి,



డి.జి.ఎం. అరవిందరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాలోని బెల్లంపల్లి డివిజన్లో 3 సింగరేణి ప్రాంతాలు ఉన్నాయని, పోలింగ్ నిర్వహణ కొరకు 15 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి 5 రూట్ల విభజన చేయడం జరిగిందని, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా

**ఆదిలాబాద్ డిసెంబర్ 26 మేజర్ సూర్య న్యూస్,**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా,చేపడుతున్న సంక్షేమ పథకాల పట్ల,ప్రజాపాలన కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలని,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్త అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన కార్యక్రమంపై గ్రామ, వార్డు సభల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజలకు చేరువగా పాలన అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం





ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని , డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని వార్డులలో సభలు నిర్వహించి ప్రజల నుంచి ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారంటీల దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ప్రతి మండలం పరిధిలో తహసిల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో రెండు బృందాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి బృందం రోజుకు రెండు గ్రామాల చొప్పున పర్యటించి, ఉదయం 8 నుంచి 12 గంటల వరకు , మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు షెడ్యూల్లాలో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించానున్నారని అన్నారు. మహాలక్ష్మి , రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని,సూచించారు. ప్రతి గ్రామంలో ఒక రోజు ముందుగానే టామ్ టామ్ నిర్వహించి, ప్రజలందరికి విస్తృత అవగాహన కల్పించాలని, సూచించారు.గ్రామా సభలో టెంట్, త్రాగునీరు,ఇతర వసతులు కల్పించాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలనీ అన్నారు. ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయాలని,సంబంధిత ధ్రువీకరణ పత్రాలను జత చేసేలా దరఖాస్తుదారులకు సూచించాలన్నారు.ప్రజాపాలన సభ నిర్వహణకు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని,కార్యక్రమంలో వారిని భాగస్వామ్యం చేయాలని ఆమె తెలిపారు. కౌంటర్ల వద్ద క్యూలైన్ విధానం పాటించేలా చర్యలు తీసుకోవాలని,అవసరమైన మేర పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. మండల స్థాయి సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రజాపాలన నిర్వహణ పట్ల అవగాహన కల్పించాలని, అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జెడ్పీ సి.ఈ.ఓ.గణపతి,డిపిఓ శ్రీనివాస్,ఆర్డీఓ స్రవంతి,తహశీల్దార్లు, ఎం.పి.డి.ఓలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫులేనగర్ హనుమాన్ ఆలయంలో శ్రీరాముని అక్షింతలకు ప్రత్యేక పూజలు

**భైంసా,డిసెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**
అయోధ్య శ్రీరామ జన్మభూమి మందిరము నుండి వచ్చినటువంటి అక్షింతలను శివాజి చౌక్,ఫూలే నగర్, గోకుల్ నగర్,వినాయక్ నగర్ కు చెందిన రామ భక్తులు భైంసా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి పులే నగర్ హనుమాన్ మందిర్ వద్దకు సన్నాయి మేళం,యోగ్ చాప్,ఘోష్,భజనలు చేస్తూ భక్తి శ్రద్దలతో శోభయాత్రలో పాల్గొన్నారు. అనంతరం పులేనగర్ లోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరాముని అక్షింతలను భద్రపరిచారు.ఈ



సందర్భంగా రామభక్తులు మాట్లాడుతూ శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుల పిలుపుమేరకు ఈనెల 27వ తేదీ నుండి జనవరి 22వ తేదీ వరకు ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం మరియు హారతి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి నాయకులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్,శ్యామ్ మందాని, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ముధోల్ ఎమ్మెల్యే

భైంసా,డిసెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్
భైంసా మండలంలోని వానల్ పాడ్ గ్రామపంచాయితీ నూతన భవనాన్ని మంగళవారం ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీ భవనం ద్వారా గ్రామస్తులకు ఇబ్బందులు తొలగిపోయాయి అని అన్నారు. అనంతరం ముధోల్ ఎమ్మెల్యేను ప్రజలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భైంసా ఏఎంసీ చైర్మన్ జాదవ్ రాజేష్ బాబు,మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్,సర్పంచ్ రాజన్న,ఎంపీపీ కల్పన,నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కల్లూర్ దత్త జయంతి వేడుకల్లో పాల్గొన్న ముధోల్ ఎమ్మెల్యే



**కుంటాల,డిసెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**
కుంటాల మండలం కల్లూర్ గ్రామంలోని సాయిబాబా ఆలయంలో కొనసాగుతున్న దత్త జయంతి వేడుకలకు ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ముధోల్ ఎమ్మెల్యేకు సాదరంగా ఆహ్వానం పలికి శాలువాతో సన్మానించారు.ఆలయ పండితులు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ దత్తాత్రేయుని ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# జెసిఐ నాయకత్వ శిక్షణ కార్యక్రమంలో ప్రశంసా పత్రం అందుకున్న వాడేకర్ లక్ష్మణ్




**భైంసా,డిసెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**
గ్రామీణ ప్రాంత యువతకు వ్యాపార రంగంలో అవకాశాలను కల్పించడం ఎలా అనే అంశంపై జూనియర్ ఛాంబర్స్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఇండియా జోన్ 12 ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని హోటల్ సుదర్శన్ గ్రాండ్ లో 24,25 తేదీలలో జరిగిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆనందిత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు,జేసిఐ నిజామాబాద్ స్ఫూర్తి డైరెక్టర్ వాడేకర్ లక్ష్మణ్ ఉత్తమ సభ్యునిగా ఎంపికై ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయనను ప్రెసిడెంట్ గోవింద్ కన్నాని, జెసిఐ నిజామాబాద్ స్ఫూర్తి ప్రెసిడెంట్ వజ్జ మహేందర్ లు అభినందించడం జరిగింది.

# ఆర్.ఎం.పి,పి.ఎం.పి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్‌కు సన్మానం

**భైంసా,డిసెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా ఆర్.ఎం.పి,పి.ఎం.పి ల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డాక్టర్ సాగర్ ను మంగళవారం బైంసా పట్టణంలోని సంస్కార్ పాఠశాలలో ప్రైవేట్ స్కూల్స్ టీచర్స్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపి, పిఎంపి సేవలను కొనియాడారు.అంతేకాకుండా భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వేదం పాఠశాలల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,సంస్కార్ స్కూల్ కరస్పాండెంట్ ప్రకాష్ పటేల్ పాల్గొన్నారు.



# ప్రజాపాలన ద్వారా అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు.జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్26,సూర్య మేజర్ న్యూస్**

ప్రజాపాలన ద్వారా అర్హత గల ప్రతి ఒక్కరికి క్షేత్రస్థాయిలో పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి ఫలాలు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లాకార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి.రాహుల్, డి.సి.పి. సుధీర్ రామ్ నాథ్ కేకన్, జిల్లా అదనపు పాలనాధికారి (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగరావు, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి పి. హరికృష్ణ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు లతో కలిసి జిల్లా అధికారులు, తహశిల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ప్రజలకు చేరువగా పాలన అందించేందుకు ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాలు చేపడుతుందని, అర్హులైన లబ్ధిదారులకు దశల వారిగా, నిర్ణీత





కాలవ్యవధిలో సంక్షేమాభివృద్ధి పథకాలు అందించేందుకు చర్యలు తీసుకోవడంజరుగుతుందని తెలిపారు. జవాబుదారితనం, పారదర్శకతతో క్షేత్రస్థాయిలో ప్రజల ముంగిట్లో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, ప్రజలకు సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారతలను చేకూర్చడం కొరకు ప్రతి 4 నెలలకు ఒకసారి 8 పని దినములలో, ప్రతి రోజు 2 షిఫ్టులలో ఉదయం 8 గం?ల నుండి మధ్యాహ్నం 12 గం?ల వరకు, మధ్యాహ్నం 2 గం॥ల నుండి సాయంత్రం 6 గం॥ల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ వివరాలను ముందుగానే ఆయా గ్రామాలలో మరుసటి రోజు కార్యక్రమం ఉంటుందని తెలిసే విధంగా ప్రచారం చేపట్టాలని, ఈ నెల 28 నుండి జనవరి 6, 2024 వరకు (ప్రభుత్వ సెలవు దినములు మినహా) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ప్రతి గ్రామపంచాయతీ,పట్టణ ప్రాంతంలో ప్రతి మున్సిపల్ వార్డులో కార్యక్రమం ఉంటుందని, ఇందులో మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ,చేయూత పథకాలకు సంబంధిత దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో అవసరమైన బృందాలనుఏర్పాటు చేసుకోవాలని, ప్రతి బృందం రోజుకు 2 గ్రామాలలో సభలు నిర్వహించాలని, జనవరి 6, 2024 నాటికి అన్ని గ్రామాలలో పూర్తి చేసుకోవాలని, పట్టణ ప్రాంతాలో వార్డుల స్థాయిలో అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి కార్యక్రమాలు నిర్వహించాలని,ప్రతి బృందం గ్రామ సభ / వార్డు సభలో కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి 100 కుటుంబాలకు కనీసం 1 కౌంటర్ ఉండేలా కార్యచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి బృందంలో 10 మంది అధికారులు ఉంటారని, నియోజకవర్ధ స్థాయిలో ప్రత్యేక అధికారులు సమావేశాలు నిర్వహించాలని, గ్రామాలలో, వార్డులలో టామ్ - టామ్తో పాటు వివిధ పద్దతులలో విస్తృత ప్రచారం నిర్వహించాలని, ఇందు కొరకు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వాహనాలను వినియోగించుకోవాలని, మండల స్థాయిలో 2 బృందాలు (తహశిల్దార్ ఆధ్వర్యంలో 1, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో 1) పని చేస్తాయని తెలిపారు. దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామసభకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన నియామక బృందాలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి గ్రామపంచాయతీ / వార్డుకు ఒక అధికారిని ఇన్చార్జ నియమించాలని, ప్రతి బృందానికి అందించిన నిర్ణీత నమూనా బ్యాక్ డ్రాప్పు ప్రదర్శించాలని, దరఖాస్తుల స్వీకరణకు ముందు రోజే దరఖాస్తులు అందజేసి, పూర్తి సమాచారం నింపే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, దరఖాస్తుల స్వీకరణలో స్త్రీ, పురుషులకు వేర్వేగా క్యూ లైన్లు, మహిళల కొరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని, భారీ సంఖ్యలో దరఖాస్తుదారులు ఉన్న సమయంలో టోకెన్ విధానాన్ని అనుసరించాలని, ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు హెల్ప్ డెస్క్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా త్రాగునీరు, టెంట్లు, కౌంటర్ల కొరకు టేబుళ్ళు, క్యూ లైన్ల కొరకు బారీకేడ్లు ఏర్పాటు చేయాలని, సంబంధిత అధికారులు కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని, నియోజకవర్గ స్థాయి నోడల్ అధికారులను నియమించి కార్యక్రమ నిర్వహణ పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. రోజువారీ దరఖాస్తుల స్వీకరణ వివరాలను ప్రధాన కార్యదర్శి (పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి) కి నిర్ణీత నమూనాలో అందించడం జరుగుతుందని, స్వీకరించిన అన్ని దరఖాస్తులు టీమ్ లీడర్ ఆధీనంలో ఉంచాలని, అన్నింటినీ సురక్షితంగా భద్రపరిచి కంప్యూటీకరణ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు జతపరచాలని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడంతో పాటు రిజిస్టర్లో నమోదు చేయాలని, స్వీకరించిన దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేసి ప్రతి దరఖాస్తుకు ఒక ప్రత్యేక సంఖ్యను కేటాయించాలని తెలిపారు. గ్రామసభ జరిగే చోట క్షేత్రస్థాయిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు.మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 6 గ్యారంటీల పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందించే విధంగా గ్రామసభలో అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో కృషి చేయాలని, రాజకీయాలకు అతీతంగా లబ్దిదారులను ఎంపిక చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని, ఆక్రమితప్రభుత్వ భూములను గుర్తించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన నిరుపేద లబ్దిదారులకు అందించే విధంగా అధికారులు చర్యలుచేపట్టాలని తెలిపారు. గ్రామసభలకు సంబంధిత గ్రామాల ప్రజాప్రతినిధులను ముందుగానే ఆహ్వానించాలని తెలిపారు. ప్రజాపాలనఅమలుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తహశిల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### ఇచ్చోడలో దారుణం నడిరోడ్డుపై

## వెంబడించి యువకుని హత్య

### -భూ తగాదాలే ప్రాణం మీదికి తెచ్చాయి

**ఆదిలాబాద్ డిసెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్,**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలకేంద్రంలో నడిరోడ్డుపై యువకుని వెంబడించి,హత్య చేసిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన, ఈశ్వర 32 అనే యువకుని పాండు రంగ్, సూర్య కాంత్ అనే వ్యక్తులతో భూ తగాదాలతో ఏర్పడ్డ పాత కక్షలతో ఈశ్వర్ను నడిరోడ్డు పై అందరూ చూస్తుండగానే నడిరోడ్డుపై గొడ్డలి, కత్తులతో వెంబడించి మండల కేంద్రంలోని సిరిచెల్మ చౌరస్తా నుండి వెంబడించి ప్రభుత్వ ఆసుపత్రికి సమీపంలో దారుణంగా హత్య చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. నిందితులు ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



---

## అయోధ్య రామ మందిరం అక్షింతలు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 26 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్ మండలానికి సంబంధించిన అయోధ్య రామమందిర అక్షింతలు కాగజ్ నగర్ నుండి తీసుకువచ్చి రామాలయంలో భద్రపరచడం జరిగింది. జనవరి 1వ తేదీ నుండి 15 వ తారీఖు వరకు మండలంలోని అన్నీ గ్రామాలకు ప్రతి ఇంటికి కరపత్రం రామమందిర ఫోటో స్టిక్కర్ మరియు అక్షింతలు పంపిణీ చేయడం జరుగుతుంది.ఈరోజు అక్షింతలకు పట్టణంలోని ప్రముఖులు, వ్యాపారులుపాల్గొన్నారు. జనకాపూర్ మహిళలు మంగళహారతులతో భజనలతో స్వాగతం పలికారు.





---

### దత్త జయంతి వేడుకలు

**గుడిహత్నూర్: డిసెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఉమ్రి(బి) పంచాయతీలోని అటవీ ప్రాంతంలో ఉన్న రామ్ మందిర్ వద్ద మంగళవారం దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దత్తాత్రేయ రామ మందిర్ ప్రత్యేక పూజలు చేశారు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి దేవుని దర్శించుకుని పూజలు జరిపించారు మధ్యాహ్నం గులాల్ కార్యక్రమం నిర్వహించారు భక్తులకు ప్రసాదం అందజేశారు అనంతరం రామ్ మంత్రి కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాట్లను చేశారు భక్తి గీతాలు భజన కీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు దత్త జయంతి సందర్భంగా జాతర ఏర్పాట్లను చేశారు జాతరలో వివిధ రకాల దుకాణాలను వెలిశాయి భారీ ఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయం ప్రదేశం కిటికీటలాడింది ఆలయ కమిటీ నిరాహాకులు అన్ని సౌకర్యాలు కలిగించారు సంస్థాన్,మహారాజ్ అర్జున్ శాస్త్రి మహారాజ్ కమిటీ సభ్యులుతిరుమల గౌడ్ , అర్క హధుమ బాలాజీ పటేల్ భరత్ తదితరులు పాల్గొన్నారు.



## బాధితులను పరామర్శించిన బి.జి.ఆర్



**అదిలాబాద్, డిసెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్,**
ఇటీవల జరిగిన పలు ఘటనల్లో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డిసిసిబి డైరెక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి మంగళవారం ఆస్పత్రికి వెళ్లి బాధితులను, పరామర్శించారు.కే.ఆర్.కే కాలనీకి చెందిన అశోక్ రెడ్డి ఒంటిపై ఆయిల్ పడడంతో గాయపడి రిమ్స్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న గోవర్ధన్ రెడ్డి, రిమ్స్ ఆసుపత్రికు వెళ్లి ఆయన్ని పరామర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు దిలీప్ కు చెందిన కూతురు అనారోగ్యంతో రిమ్స్ లో చికిత్స పొందుతుండగా బాలికను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని రిమ్స్ వైద్యులకు గోవర్ధన్ రెడ్డి సూచించారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణి



**భైంసా,డిసెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**
పూర్ణిమ సందర్భంగా శాస్త్రి నగర్ భైంసాలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బంతే బుద్ధ గోష్ మాట్లాడుతూ బుద్ధుని మార్గాన్ని అనుసరించి సమాజంలో శాంతి నెలకొల్పి,అందరూ కలిసిమెలిసి జీవించాలని,చెడుని త్యాగం చేసి మంచిని స్వీకరించాలని తెలియజేశారు.అంతేకాకుండా విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని సన్మార్గంలో ప్రయాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉద్బోధించారు.ఈ కార్యక్రమంలో దాతలు లక్ష్మణ్ జాడే ధర్మాజీ చందనే,ప్రజ్ఞా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు భీమ్రావు వాగ్మారే, సురేష్ పట్టే రావు, ప్రసాద్ షహనే, లోకండే ప్రకాష్,నాగన్న చంద్రే, పోతన్న గుండె రావు,భుజంగరావు గైక్వాడ్,పాండురంగ జాదవ్, ప్రశంజిత్ అగ్రే,శంకర్ చంద్రే,మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## కుబీర్ లో ఘనంగా దత్త జయంతి వేడుకలు

**కుబీర్,డిసెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**
కుబీర్ మండల కేంద్రంలోని దత్తాత్రేయుని ఆలయంలో మంగళవారం దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఆలయ పండితులు దత్తాత్రేయునికి ప్రత్యేక పూజలు,హారతిని నిర్వహించారు.అనంతరం దత్తాత్రేయుని విగ్రహ మూర్తిని పల్లకిలో కుబీర్ మండల కేంద్రంలోని పురవీధుల్లో ఊరేగించారు. గ్రామ ప్రజలు భజన సంకీర్తనలతో శోభాయాత్రను కనుల పండువగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మండల అధ్యక్షులు సాప పండరి,కుబీర్ మాజి మార్కెట్ చైర్మేన్ కందూర్ సంతోష్, భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఇంధన్ పల్లి శ్రీ భక్తాంజనేయ స్వామిదేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



**జన్నారం,డిసెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్,**
మండలంలోని ఇందన పెళ్లి హనుమాన్ దేవాలయంలో మంగళవారం రోజున ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను తప్పక అమలు చేస్తుందని అన్నారు.పాలకుడిగా రాలేదని సేవకుడిగా మీ ముందుకు వచ్చాను అని అన్నారు.బిఆర్ఎస్ హయాంలో ఖానాపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకపడిందని అన్నారు.మీ అందరి సహకారంతో నియోజకవర్గాన్నీ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, సయ్యద్ ఇసాక్,ఏనుగు సుభాష్ రెడ్డి,మాజీ ఎంపిపి మచ్చ శంకరయ్య,ఫసి ఉల్లా, బాదావత్ సుధాకర్ నాయక్ , దాముక కరుణాకర్, అజ్మీర నందు నాయక్, అల్లం వెంకట్రాజం,అబ్దుల్ ముజ్జు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణిని కాపాడే శక్తి, సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉంది - ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**శ్రీరాంపూర్, డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**
సింగరేణిని కాపాడే శక్తి, సత్తా కాంగ్రెస్ కు మాత్రమే ఉంది అని, కార్మికులకు మేలు చేసేది.. వారి కోసం కృషి చేసేది కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఐఎన్టియుసీ మాత్రమే అని మంగళవారం జరిగిన నస్పూర్ ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఐఎన్టియుసీ గెలుస్తుందని బీఆర్ఎస్ నాయకుల్లో భయం మొదలైంది అని అన్నారు.సింగరేణి కార్మికుల అండగా ఉంటు వారి సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని, సింగరేణిలో గుర్తింపు సంఘం గా ఐఎన్టియుసీ అవిర్భవించబోతుందని,గుర్తింపు సంఘంగా ఏర్పడ్డాక శ్రీరాంపూర్ ఏరియాను పైలట్ ప్రాజెక్ట్ గా తను తీసుకుని కార్మికుల సమస్యలను భుజ స్కందల మీద వేసుకుని వారి అభివృద్ధికి కృషి చేస్తాను తెలిపారు.గతంలో సింగరేణి గుర్తింపు సంఘాలుగా ఉండి కార్మికులకు ద్రోహము చేసిన సంఘాలు ఏఐటియుసి, టీబీజీకేఎస్ అని ఆరోపించారు. ఐఎన్టియుసి గెలుపొందాక కార్మికులకు 250 గజాల స్థలం,20లక్షల వరకు రుణం, అలవెన్సులపై ఆదాయపన్ను రద్దు,కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు, మహిళా ఉద్యోగులకు వాష్ రూమ్స్ తదితర సౌకర్యాలు కల్పిస్తామని, ఓసీలలో స్థానికులకే ఉపాధి కల్పిస్తామని తెలిపారు. ఏరియాలో యువ కార్మికులు ఎక్కువగా




ఉన్నారని వారు ఆలోచించి ప్రతి కార్మికుడు గడియారం గుర్తుకు ఓటు వేసి ఐఎన్టియుసి గెల్పించాలి అని కోరారు. ప్రత్యేకంగా నెలలో రెండవ, నాల్గోవ ఆదివారాలు కార్మికులకు అందుబాటులో ఉంటానని,ఎమ్మెల్యేగా తన గెల్పుకు కారణమైన నస్పూర్ ప్రజల రుణం తీర్చుకుంటాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్‌రావు,కళావేణ శ్యామ్,తిరుపతి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల అభివృద్ధికి కృషి చేస్తాం..ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**అదిలాబాద్ డిసెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్,**
సబ్బండ వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభలో పాల్గొన్నారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి బుద్ధ,దమ్మ,సంఘ వందనం స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం పనిచేస్తుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఎస్సి హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



సూర్య

బుధవారం, 27 డిసెంబర్ 2023

## టిఎన్టియుసి తమ మద్దతు పూర్తిగా ఐఎన్ టియుసి కి టి.మణి రామ్ సింగ్

**బెల్లంపల్లి డిసెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్ :**
గత ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేయడంలో వైఫల్యం చెందిందని అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఇచ్చిన హామీలు ఇంటికో ఉద్యోగం కొత్త గనులు ఊరుకో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఏ వాగ్దానం పూర్తి చేయలేదు దానికి తోడు ఉన్న గనులన్నీ ఓపెన్ కాస్ట్ గా మార్చి ఊర్లలో నివాసం లేకుండా లేకుండా చేశారని మణిరాం సింగ్ ఆరోపించారు. అందుకే మేము ఈసారి ఐఎన్టియుసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నామని అన్నారు వారు కూడా కొత్త గనులను



ఏర్పాటు చేస్తామని తమకు మాటిచ్చారని ఇచ్చిన మాట నెరవేర్చుకుంటారని ఆశతో రాబోయే తరానికి మన కార్మికులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు టిఎన్టియుసి. ఐ ఎన్ టి యు సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ (ఎంఎల్ ) జిల్లా నాయకులు లక్ష్మణ్

**పెంబి, డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్ :**
రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే కంటే ముందే రేషన్ కార్డులు లేని వారందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలనీ సిపిఐ (ఎంఎల్) ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికంటి లక్ష్మణ్



డిమాండ్ చేసారు.గత కొన్ని ఏళ్లుగా ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయక పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రేషన్ కార్డులు లేక ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారని తెలిపారు.దీని వల్ల పేద మధ్య తరగతి ప్రజలే తీవ్రంగా నష్ట పోతున్నారని ప్రభుత్వం వెంటనే అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలనీ అన్నారు. ప్రస్తుతం నడుస్తున్న రేషన్ దుకాణాలలో గతంలో మాదిరి నిత్యావసర సరుకులను తక్కువ ధరలకే అందించాలని డిమాండ్ చేసారు.ఆయన వెంట ఆత్రం బీమ్ రావు, గంగారాం, వసంత్ రావు,వినోద్ తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడి

**బెల్లంపల్లి, డిసెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్ :**
బెల్లంపల్లి పట్టణంలోని బాలాజీ థియేటర్ ఎదురుగా గల అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం మహా పడిపూజ మహోత్సవము, మధ్యాహ్నం 1:00 లకి బిక్ష అన్న ప్రసాదం, సాయంత్రం 6:30 కి




మహాపడి పూజ అనంతరం తీర్థ ప్రసాద వితరణ అల్పాహారం కావున అయ్యప్ప స్వాములు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాపడిపూజా విజయవంతం చేయగలరని గొల్లపల్లి ఎంపిటిసి బొమ్మెన హరీష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వార్షిక తనిఖీల్లో భాగంగా తాండూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన బెల్లంపల్లి ఏసీపీ సదయ్య

**బెల్లంపల్లి డిసెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్ :**
తాండూర్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలలో భాగంగా సందర్శించి, దీనిలో భాగంగా పరిసరాలను పరిశీలించారు ,తరువాత పోలీస్ స్టేషన్ కు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్.ఐ.



రాజశేఖర్ ఏసిపి కి వివరించారు. అనంతరం ఏసీపీ అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేస్తూ విధుల పట్ల అంకితభావంగా ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. తాండూర్ పోలీస్ స్టేషన్ పరిదిలో అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించినా వెంటనే తనిఖీ చేయాలని సూచించారు, అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలపై గట్టి నిఘా ఉంచాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలి అని పేర్కొన్నారు. ప్రజలు ఎటువంటి సమాచారమైనా డయల్ - 100 ద్వారా తెలుపవచ్చు అని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో మరియు ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువకులకు పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తాండూర్ పోలీస్ స్టేషన్ అదనపు ఎస్ఐ శ్రీనివాస్ మరియు తాండూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం

**బెల్లంపల్లి, డిసెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్ :**
సిపిఐ 99 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గం లో సీపీఐ జెండా ఆవిష్కరణ దేశ స్వాతంత్ర్యం కోసం తాడిత, పీడిత ప్రజల అభివృద్ధి కొసం 1925, డిసెంబర్ 26, న ఉత్తర ప్రదేశ్ లోని



ఖాన్పూర్ పట్టణంలో భారత కమ్యూని స్ట్ పార్టీ (సి పి ఐ) ఆవిర్భవించింది. మనిషి ని దోపిడీ చేయని నమసమసమాజనిర్మాణ కోసం ఆవిర్భ వించిన సి పి ఐ పార్టీ , నాటి నుంచి నేటి వరకు ప్రజా సమస్యలకోసం ఉద్యమ కారులుగా తీర్చి దిద్దుతు ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని అన్నారు, పోరాటాలు ఉద్యమాలతో అన్ని వర్గాల ప్రజలకు అనేక హక్కులు సౌకర్యాలు సాధించి పెట్టామని ఎందరో కమ్యూనిస్ట్ అమర వీరులు నేల కొరి గా రని మరెందరో ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి కున్నటువంటి వందల, వేల ఎకరాల భూమిని ప్రజలకు ఇచ్చారని అమర వీరులఆశయ సాధన కోసం ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ప్రతి ఒక్కకార్యకర్త పనిచేయాలని సిపిఐ నాయకులు అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేముసైతం యూత్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

**లక్షెట్టిపేట, డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్ :**
మేము సైతం యూత్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు చందారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత కోడిజుట్టు శ్రీనివాస్ గత నెల రోజుల క్రిందట ప్రమాదవశాత్తు క్రింద పడిపోవడం తో అతని రెండు మోకాలి చిప్పలు పగిలిపోవడం తో మంచానికే పరిమితం కావడం జరిగింది. అతనికి ఇద్దరు కూతుర్లు, వారి కుటుంబానికి అతనే పెద్ద దిక్కు కావడంతో బ్రతుకు భారంగా మారింది. వారు మేముసైతం యూత్ ని ఆశ్రయించడం తో వారికి యూత్ తరపున 25 కిలోల బియ్యం, ఒక నెలకు సరిపడా వంట



సామాగ్రి అందజేయడం జరిగింది. ఇంకా ఎవరైనా దాతలు ఉంటే వారికి సహాయం చేయగలరని వారు చేతులెత్తి ప్రార్థిస్తున్నారు. వారికి సహాయం చేయదలుచుకున్నవారు ఈ నెంబర్ ను సంప్రదించండి 6300736047. సహకరించిన యూత్ సభ్యులందరికి ధన్యవాదాలు.

## సిక్కుల కుటుంబ సభ్యులకు సన్మానం – వీర్ బాల్ దివస్‌లి

**అదిలాబాద్, డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్ :**
వీర్ బాల్ దివస్ దినోత్సవం పురస్కరించుకొని.దేశం కోసం ధర్మం కోసం తమ ప్రాణాలు బలిదానమైన చోటే సాహెబ్ జాదే బాబా జొరావర్ సింగ్,బాబా ఫతే సింగ్ జోహార్లు అర్పిస్తూ.ఈరోజు



భారతీయ జనతా పార్టీ తరపున పట్టణ వాసులైన సిక్కు సమాజానికి సంబంధించిన హరిజేందర్ సింగ్,బల్జేందర్ సింగ్, హర్పాల్ సింగ్,సత్తున్నాన్ సింగ్ మొదలగు కుటుంబాలకు పరామర్శించి వారికి శాలువాతో సత్కారం చేసి అమరులైనటువంటి వారి త్యాగాల స్మరిస్తూ వారితో మాట్లాడడం జరిగింది.నరేంద్ర మోడీ ఆశయ సాధనకు ఎల్లప్పుడూ మా సమాజం భారతీయ జనతా పార్టీకి మద్దతుగా ఉంటామని తెలియజేయడం జరిగింది.దేశం కోసం ధర్మం కోసం ఎల్లవేళలా భారతీయ జనతా పార్టీతో మా కుటుంబ సభ్యులుమా సమాజానికి చెందిన వాళ్లు తోడుగా ఉంటానని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ వకుళాభరణం ఆదినాథ్,అసెంబ్లీ కన్వీనర్ విజయ బోయర్, కౌన్సిలర్లు జోగు రవి,సోమ రవి, కృష్ణ యాదవ్,గంద్రత్ మహేందర్, బిజెపి నాయకులు సంతోష్, వేదవ్యాస్ సీనియర్ హరిశ్చంద్ర సింగ్ తదితరులు నాయకులు పాల్గొనడం జరిగింది.

## బాధితులను పరామర్శించిన బి.జి.ఆర్

**అదిలాబాద్, డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్ :**
ఇటీవల జరిగిన పలు ఘటనల్లో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,డిసిసిబి డైరెక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు.కే.ఆర్.కే కాలనీకి చెందిన అశోక్ రెడ్డి ఒంటిపై ఆయిల్ పడడంతో గాయపడి రిమ్స్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న గోవర్ధన్ రెడ్డి మంగళవారం రిమ్స్ కు వెళ్లి ఆయన్ని పరామర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు దిలీప్ కు చెందిన కూతురు అనారోగ్యంతో రిమ్స్ లో చికిత్స పొందుతుండగా బాలికను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని రిమ్స్ వైద్యులకు గోవర్ధన్ రెడ్డి సూచించారు.

# కార్మిక సంఘం ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించండి

**- మందమర్రిలో బుధవారం 144 సెక్షన్**

**- బెల్లంపల్లి ఏసిపి సదయ్య**

**మందమర్రి టౌన్, 25 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్ :** నియమ నిబంధనలు పాటించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు, ఓటర్ల లెక్కింపు నిర్వహించేందుకు పట్టణ ప్రజలు, సింగరేణి ఉద్యోగులు, యూనియన్ నాయకులు సహకరించాలని బెల్లంపల్లి ఏసిపి సదయ్య కోరారు. సింగరేణిలో బుధవారం రోజున జరుగు కార్మిక సంఘం ఎలక్షన్ల దృష్ట్యా కౌంటింగ్ సెంటర్ సిఈఆర్ క్లబ్ ను సోమవారం బెల్లంపల్లి ఏసిపి పంతాటి సదయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ ఏర్పాట్లకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను స్థానిక సిఐ మహేందర్ రెడ్డి, ఎస్సై చంద్రకుమార్, సింగరేణి అధికారులకు పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఏసీపి సింగరేణి ఉద్యోగులకు యూనియన్ నాయకులకు, ఏజెంట్లకు పలు సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపి సదయ్య మాట్లాడుతూ కౌంటింగ్ ఏజెంట్లు, ఎన్నికల నిర్వహణ అధికారి దగ్గర పాస్ పొంది సిఈఆర్ క్లబ్ లోనీ ఎడమవైపు గల గేటు ద్వారా ఏర్పాటు చేసినటువంటి మార్గంలో లోనికి వెళ్లాలని, కౌంటింగ్ రోజున బుధవారం మందమర్రి పట్టణంలో 144 సెక్షన్ ను విధించామని





ఏసిపి తెలిపారు. పోలింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏంజెంట్లు, ఎన్నికల నిర్వహణలో మరియు కౌంటింగ్ నిర్వహణలో వున్న అధికారులు పోలింగ్ బూత్ లోకి, ఓట్ల లెక్కింపు హాల్ లోకి సెల్ ఫోన్ లు తీసుకు రాకూడదని, ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనుమతి పొందిన ఎన్నికల అధికారులకు మాత్రమే చరవాని అనుమతి ఉందని, ఎన్నికల ఏజెంట్లు, పోలింగ్ ఏజెంట్లు, ఓటు వేసెందుకు బూత్ లోకి వచ్చే సింగరేణి ఓటర్లు సెల్ ఫోన్ లు, ఇంక్ పెన్నులు, వాటర్ బాటిల్స్ తీసుకు రాకూడదనీ, పోలింగ్ కౌంటింగ్ అధికారులు వారికి నాగార్జున కాలనీ క్వార్టర్స్ పక్కన గల ఏర్పాటు చేసినటువంటి పార్కింగ్ ప్రదేశంలో వారి వాహనాలను పార్కు చేసుకోవాలని, కౌంటింగ్ సెంటర్ కి వచ్చే యూనియన్ కార్యకర్తలు 200 మీటర్ల దూరంలో ఏర్పాటు చేసినటువంటి బ్యారికేడింగ్ వెలుపల ఉండాలని, రహదారిపై వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది కలిగించరాదని, కౌంటింగ్ జరుగుతున్న సమయంలో సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు ట్రాఫిక్ మళ్ళించబడుతుందనీ, శ్రీరాంపూర్ వైపు వెళ్లేవారు సింగరేణి పార్కు పక్కన గల రోడ్డు గుండా ఓర్రెగడ్డ, మార్కెట్, సాయిబాబా టెంపుల్ మీదుగా వెళ్లాలని, బెల్లంపల్లి వైపు వెళ్లేవారు సాయిబాబా ఆలయం దగ్గర గల దారి గుండా మార్కెట్ , ఓర్రెగడ్డ మీదుగా బెల్లంపల్లి వైపు వెళ్లలని ఏసిపి ప్రయాణ దారులకు సూచించారు.

## దత్తాత్రేయ జయంతి సందర్భంగా దిలీప్ సోనీ సహకారంతో అన్నదానం

**బెల్లంపల్లి, డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్ :** గర్భిణులకు బాలింతలకు రోగులకు అన్నదానం ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమం బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలోబెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో దాతలు సోనీ జూలరీస్ దిలీప్ సోనీ సహకారంతో గర్భిణులకు బాలింతలకు, రోగులకు, సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రివిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు దుర్గం మారుతి ఇగురపు భాస్కర్ సేవకులు కోలా గోపాల్, జబిన్ సుల్తానా , ఆరుట్ల మౌనిక డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, మీడియా సిబ్బంది, దాతలు ,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.




## క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రధానం

**బెల్లంపల్లి, డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్ :** బెల్లంపల్లి పట్టణం ఎఎం సిమైదానంలో హరీష్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు, బుధవారం క్రికెట్ ఫైనల్ మ్యాచ్ మందమర్రి విరాట్ 11వ జట్టు, బెల్లంపల్లి స్పార్కర్స్ జట్టు మధ్య



జరిగిన పోటీలో మందమర్రి విరాట్ 11వ జట్టు ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతారి స్వామి పోటీలు ఘనంగా నిర్వహించారు. ఆయనకు పోటీలు నిర్వహించారు. %ఖతీుశ్రీఖఎుతీఅఎ%8 శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు రన్నర్ గా నిలిచిన బెల్లంపల్లి స్పార్కర్ జట్టును అభినందించి రానున్న రోజుల్లో సంక్రాంతికి బెల్లంపల్లి నియోజకవర్గం లో మరొక క్రికెట్ టోర్నమెంట్ ని నిర్వహించడానికి నా సహాయ సహకారాలు అందిస్తానని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు కూడా రాణించాలని బెల్లంపల్లి నియోజకవర్గంలో ఉన్నటువంటి క్రీడాకారులందరికి స్ఫూర్తిదాయకం కావాలని కోరుకున్నారు. అదేవిధంగా ఈ టోర్నమెంట్ ని నిర్వహించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. బహుమతులను స్పాన్సర్ చేసిన ముర్కూరి బాలాజీ గారికి స్పెషల్ థాంక్యూ తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ప్రైజ్ మనీ మిగతా బహుమతులను స్పాన్సర్ చేసిన వాళ్లందరికీ కూడా పేరుపేరునా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## కాంగ్రెస్ ముఖ్యనేతలతో కంది శ్రీనివాసరెడ్డి భేటి

**-నాగ్‌పూర్‌లో పార్టీ ఆవిర్భావ వేడుకలకు ముమ్మర ఏర్పాట్లు.**

**అదిలాబాద్, డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్ :** మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో డిసెంబర్ 28న నిర్వహించ తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. భారీ జనసమీకరణకు పార్టీ అధిష్ఠానం తీవ్ర కసరత్తు చేస్తోంది. అందులో భాగంగానే నిర్వహణ కమిటీ కన్వీనర్,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్, ఇతర బాధ్యులు,సభ్యులు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల మాజీ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేను కలిశారు.మహారాష్ట్ర యావతమాల్‌లోని ఆయన నివాసంలో భేటి అయ్యారు. ఆవిర్భావ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు, జనసమీకరణపై వారు చర్చించారు.ఏఐసీసీ అగ్రనేతలతోపాటు అతిరథ మహారథులు ఆవిర్భావ వేడుకలకు రానున్న తరుణంలో వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు.వారందరినీ ఆదిలాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాలు,పూలబోకేలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆవిర్భావ వేడుకల విజయవంతంపై జరిగిన కార్యాచరణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల సహ ఇన్‌చార్జి విష్ణునాథ్,టీపీసీసీ కార్యదర్శి సత్తుమల్లేష్,బోథ్ నియోకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్,డీసీసీబీ మాజీ చైర్మెన్ ముడుపు దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.



## ప్రజా పాలన గ్రామ సభలపై అధికారులకు సూచనలు

**పెంబి, డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్ :** ఈ నెల 28 వ తేదీ నుండి పెంబి మండలంలో ప్రభుత్వం నిర్దేశించిన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీవో రత్నాకర్ తెలిపారు. మండలం కేంద్రంలోని ఎంపిడీఓ కార్యాలయంలో మండల అధికారులతో కలిసి పంచాయతీ కార్యదర్శులకు, సంబందిత శాఖల అధికారులకు గ్రామ సభల నిర్వహణపై అవగాహన కల్పించారు. మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ హామీలకు సంబందించిన దరఖాస్తులను, అందిస్తూ అధికారులే గ్రామాలలో పర్యటించి అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ సుధాకర్ రెడ్డి,తహసీల్దార్ లక్ష్మణ్,ఉపాధి ఏపీఓ శేఖర్, ఐకేపీ ఏపీఓ గంగారెడ్డి, ఎస్సై రజినీకాంత్, మండల అధికారులు పాల్గొన్నారు.



# సమయమా......

# సమరమా....

- గ్రామ పంచాయతీ పోరుపై కసరత్తు
- జనవరి 31తో ముగియనున్న పదవీకాలం
- ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సమాయత్తం
- గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి
- ఆలస్యం కానున్న బ్యాలెట్ బాక్స్‌ల సేకరణ, బ్యాలెట్ ముద్రణ
- సకాలంలో ఎన్నికపై రాజకీయ వర్గాల్లో అనుమానం
- ఆలస్యమైతే పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన

**ఆదిలాబాద్ డిసెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్ ,**

శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. దీంతో రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ పోరుపై కసరత్తు ప్రారంభించింది. ప్రస్తుత పాలకవర్గాల పదవీకాలం వచ్చే ఏడాది జనవరి 31 తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం యంత్రాంగాన్ని సమాయత్త పరుస్తోంది. ఎన్నికలు జరగనున్న తరుణంలో గ్రామాల్లో రాజకీయ వేడి మొదలైంది. అయితే ఎన్నికల ప్రక్రియను కమిషన్ పూర్తి చేయక పోవడం.. ఎన్నికల నిర్వహణకు బ్యాలెట్ పెట్టెలు సేకరణ, బ్యాలెట్ పత్రాల ముద్రణ ఆలస్యం కానుండడంతో పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏ కోణంలో చూసినా సాధ్యమా! అనే వాదన వినిపిస్తోంది. ఆయా పరిణామాల నేపథ్యంలో స్థానిక సంగ్రామం సకాలంలో జరగక పోవచ్చు అనే అభిప్రాయం రాజకీయ పార్టీలో వ్యక్తమవుతుంది. అదే జరిగితే పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి రావడం అనివార్యమవుతుంది.

## సమరమా.. ఇంకొంత సమయమా...?

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన, శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. దీంతో రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ పోరుపై కసరత్తు ప్రారంభించింది. ప్రస్తుత పాలకవర్గాల పదవీకాలం వచ్చే ఏడాది జనవరి 31 తో ముగియ నుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం యంత్రాంగాన్ని సమాయత్త పరుస్తోంది. ఇందులో భాగంగా పోలింగ్ సిబ్బంది వివరాలను సమర్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా వివరాలు ఈనెల 30లోగా టీ పోల్ యాప్ లో అప్ లోడ్ చేసి ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.ఆదిలాబాద్ జిల్లాలో 468 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

## ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి

గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన పంచాయతీరాజ్ చట్టం- 2019 ఎన్నికల స్థానాలకు రిజర్వేషన్లు పదేళ్లపాటు వర్తిస్తాయని పేర్కొంది. తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. పదవీకాలం.ముగియడానికి మూడు నెలల ముందే ఎన్నికల ప్రక్రియను కమిషన్ పూర్తి చేయాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు అంత సమయం లేదు. ఆయా పరిణా మాల నేపథ్యంలో స్థానిక సంగ్రామం సకాలంలో జరగకపోవచ్చు అనే అభిప్రాయం రాజకీయ పార్టీలో వ్యక్తమవుతుంది. అదే జరిగితే పంచాయ తీల్లో ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి రావడం అనివార్యమవుతుంది.

## బ్యాలెట్ పోరు మరో ప్రహసనం

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అసెంబ్లీ ఎన్నికల ఓటరు జాబితానే ప్రామాణికంగా తీసుకుంటారు. అయితే దాన్ని పంచాయతీలు, వార్డులవారీగా విభజించాల్సి ఉంటుంది. కొత్తగా అభ్యంతరాల స్వీకరణ పరిశీలన జరిపి తుదిజాబితా వెల్లడించడం తప్పనిసరి.ఈ ప్రక్రియకు కనీసం నెల రోజుల సమయం పడుతుందని ఎన్నికల విభాగం అధికారులు చెబుతున్నారు. శాసనసభ ఎన్నికల జాబితాలో దొర్లిన తప్పుల సవరణకు సంబంధించి ఓటర్లకు అవకాశం ఇవ్వాలి. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం పంచాయతీ పోరుకు తుది ఓటరు జాబితాను పకడ్బందీగా సిద్ధం చేసే వీలుంది. ఎన్నికల నిర్వహణకు బ్యాలెట్ పెట్టెలు సేకరించాలి. బ్యాలెట్ పత్రాలను ముద్రించాలి. ఇదంతా జరగాలంటే ఇప్పుడున్న సమయం కూడా చాలదన్న అభిప్రాయం అధికారులు వ్యక్తమవుతుంది. పంచాయతీ ఎన్నికల నిర్వ హణ ఏ కోణంలో చూసినా సాధ్యమా! అనే వాదన వినిపిస్తోంది.




## గ్రామాల్లో మొదలైన రాజకీయ వేడి

వచ్చే ఏడాది పంచాయతీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఇప్పటి నుంచే గ్రామాల్లో రాజకీయ వేడి మొదలైంది. పంచాయతీ, పార్లమెంట్, మండల, జిల్లా ప్రాదేశిక స్థానాలకు ఎన్నికలు వరుసగా జరగనున్న విషయం తెలి సిందే. దాదాపు వచ్చే ఏడాదంతా పండుగ వాతావరణం నెలకొననుంది. తొలుత జరిగే పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులు ఇప్పటినుంచే కసరత్తు మొదలుపెట్టారు. పార్టీ నాయకులు సైతం ఎన్నిక లపై దృష్టి సారిస్తున్నారు. ఎన్నికలు పార్టీల గుర్తులపై జరగకున్న క్షేత్రస్థా యిలో మాత్రం ప్రధాన పార్టీల అండదండలతోనే అభ్యర్థులు బరిలో నిల్చుంటారు. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికల్లో తామపడిన కష్టానికి ప్రతిఫలంగా సహకారాన్ని అందించాలని ఆశావహులు నాయకులపై ఒత్తిడి తెస్తున్నారు.

# భైంసాలో ఘనంగా అయోధ్య రామయ్య తలంబ్రాల శోభాయాత్ర

**భైంసా,డిసెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణంలో అయోధ్య శ్రీరాముని తలంబ్రాల శోభాయాత్ర భైంసా పట్టణంలోని శివాజీ చౌక్ నుండి పట్టణ పురవీధుల గుండా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో రామభక్తులు,హిందు వాహిని కార్యకర్తలు,బిజెపి నాయకులు,విశ్వహిందూ పరిషత్ నాయకులు,తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు,మహిళాలు పాల్గొన్నారు.అంతేకాకుండా శోభాయాత్ర కార్యక్రమం భజన సంకీర్తనలతో, మంగళహారతులతో ఆధ్యాంతం వైభవంగా కొనసాగింది.కార్యక్రమంలో భైంసా శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల విద్యార్థుల ఘోష్,కర్ర సాము కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఒక్కసారిగా భైంసా పట్టణం శ్రీరామ నామస్మరణతో మారుమ్రోగిపోయింది.

# కార్మిక వర్గానికి అండగా ఉంటున్న సిఐటియుని గెల్పించాలి

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్

**శ్రీరాంపూర్, డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

కార్మిక వర్గానికి అండగా ఉంటున్న సిఐటియు ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి గుర్తింపు సంఘం ఎన్నికలలో గెల్పించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ మంగళవారం రోజున నస్పూర్ ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి లో గుర్తింపు సంఘం కాలపర్మితి రెండు సంవత్సరాలు, రెండు ఓట్ల ప్రాధాన్యత ఉండాలి అని అన్నారు. ఏఐటీయుసి గుర్తింపు సంఘంగా ఉనపుడే డిపెండెంట్ల రద్దుకు యాజమాన్యం




దగ్గర ఒప్పంద సంతకం చేసి కార్మికులకు అన్యాయం చేసింది అని దీనికి కొనసాగింపు ఐఎన్టీయూసి చేసింది అని ఆరోపించారు.ఐ ఎన్ టి యు సి, ఏ ఐ టి యు సి, టిబిజికెఎస్, లాంటి సంఘాలే సింగరేణి కార్మికుల హక్కులను కాలరాసాయని, కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఖ్య 22 వేలకు పెరిగిపోయిందని. రాబోయే కాలంలో సింగరేణి సంస్థను పరిరక్షించుకోవాలంటే ప్రశ్నించే సంఘాలను గెల్పించుకుకోవాలని, సిఐటియూ ను గెలిపిస్తే కార్మికులకు సొంత ఇంటి కల, పెర్క్స్ పై ఇన్కం టాక్స్ రీఎంబర్స్మెంట్. మెడికల్ బోర్డులో ఫిట్ కానీ అభ్యర్థులకు మళ్లీ బోర్డులో మరో అవకాశం కల్పిస్తాం అని,మంచినీటి సమస్య, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ , క్యాంటీన్లలో మెరుగైన ఆహారం,పాఠశాలలో సీబీఎస్ఇ సిలబస్ ప్రవేశపెడతాం అని తెలిపారు. ఒకసారి సిఐటియూ కు అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ నాయకులు భాగ్యరాజ్, సుధాకర్, చెంద్రశేకర్, శ్రీనివాస్, వెంకటేష్, బానేష్ తదితరులు పాల్గొన్నారు.

# లింబా(కె) గ్రామంలో ఘనంగా దత్త జయంతి వేడుకలు

**కుంటాల,డిసెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**

కుంటాల మండలం లింబా(కె) గ్రామంలో దత్తాత్రేయ ఆలయాన్ని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు



సాధారంగా ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దత్తాత్రేయుని ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని,ప్రజలు సుఖ సంతోషాలతో విరాసిల్లాలని ప్రార్థించానని అన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ రాజేష్ బాబు,భైంసా మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘం ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించండి

## -నేడు మందమర్రిలో 144 సెక్షన్ అమలు

## -బెల్లంపల్లి ఏసిపి సదయ్య

**మందమర్రి టౌన్, 26 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్.**

నియమ నిబంధనలు పాటించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు, ఓటర్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించేందుకు పట్టణ ప్రజలు, సింగరేణి ఉద్యోగులు, యూనియన్ ల నాయకులు సహకరించాలని బెల్లంపల్లి ఏసిపి సదయ్య కోరారు. సింగరేణిలో బుధవారం జరుగుతున్న కార్మిక సంఘం ఎలక్షన్ల దృష్ట్యా సిఈఆర్ క్లబ్ లో మంగళవారం సిఐ మహేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో బెల్లంపల్లి ఏసిపి పంతాటి సదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై స్థానిక సిఐ మహేందర్ రెడ్డి, ఎస్సై చంద్రకుమార్ లు పాల్గొని



పోలీస్ లు విధులు నిర్వర్తించే పని స్థలాలను కేటాయించి, తీసుకోవలసిన జాగ్రత్తలను వారికి సూచించారు. ఈ మేరకు సింగరేణి ఉద్యోగులకు యూనియన్ నాయకులకు, ఏజెంట్లకు ఏసిపి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపి పంతాటి సదయ్య మాట్లాడుతూ నేడు మందమర్రి పట్టణంలో 144 సెక్షన్ ను విధించామని ఏసిపి తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్లు ఎన్నికల నిర్వహణ అధికారిచే పాస్ పొంది సిఈఆర్ క్లబ్ లోనీ ఎడమవైపు గల గేటు ద్వారా ఏర్పాటు చేసినటువంటి మార్గంలో లోనికి వెళ్లాలని, పోలింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏంజెంట్లు, కౌంటింగ్ నిర్వహణలో వున్న అధికారులు పోలింగ్ బూత్ లోకి, ఓట్ల లెక్కింపు హాల్ లోకి సెల్ ఫోన్ లు తీసుకు రాకూడదని, ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనుమతి పొందిన ఎన్నికల అధికారులకు మాత్రమే చరవాని అనుమతి ఉందని, ఎన్నికల ఏజెంట్లు, పోలింగ్ ఏజెంట్లు, ఓటు వేసేందుకు బూత్ లోకి వచ్చే సింగరేణి ఓటర్లు సెల్ ఫోన్ లు, ఇంక్ పెన్నులు, వాటర్



బాటిల్స్ తీసుకు రాకూడదనీ తెలిపారు. పోలింగ్ కౌంటింగ్ అధికారులు నాగార్జున కాలనీ క్వార్టర్స్ పక్కన గల ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశంలో వారి వాహనాలను పార్కు చేసుకోవాలని, కౌంటింగ్ సెంటర్ కి వచ్చే యూనియన్ కార్యకర్తలు 200 మీటర్ల దూరంలో ఏర్పాటు చేసిన బ్యారికేడింగ్ వెలుపల ఉండాలని, రహదారిపై వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది కలిగించరాదని, కౌంటింగ్ జరుగుతున్న సమయంలో సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు ట్రాఫిక్ మళ్లించబడుతుందనీ, శ్రీరాంపూర్ వైపు వెళ్లేవారు సింగరేణి పార్కు పక్కన గల రోడ్డు గుండా ఓల్డ్రెగడ్డ, మార్కెట్, సాయిబాబా ఆలయం మీదుగా వెళ్లాలని, బెల్లంపల్లి వైపు వెళ్లేవారు సాయిబాబా ఆలయం దగ్గర గల దారి గుండా మార్కెట్, ఓల్డ్రెగడ్డ మీదుగా బెల్లంపల్లి వైపు వెళ్లలని ఏసిపి పంతాటి సదయ్య ప్రయాణ దారులకు సూచించారు.

# నేడు తేలనున్న సింగరేణి గుర్తింపు సంఘాల భవితవ్యం

**మందమర్రి టౌన్, 26 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్.**

నల్ల బంగారు నేలలో కార్మిక సంఘాల భవితవ్యం నేడు తేలనుంది. సింగరేణిలో రహస్య బ్యాలెట్ ద్వారా ఏడవ దఫా జరుగుతున్న గుర్తింపు సంఘం ఎన్నికలకు సింగరేణి సంస్థ, రెవెన్యూ, పోలీసు యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు ప్రధాన కార్మిక సంఘాలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. అనేక అడ్డంకులు పోరాటాల నేపథ్యంలో ఆరేళ్ల అనంతరం హైకోర్టు ఆదేశానుసారం ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగా బుధవారం బ్యాలెట్ పద్ధతిన కార్మిక సంఘాల ఎన్నికలు జరుగనున్నాయి. బుధవారం ఉదయం 7 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆయ శాఖల కార్యాలయాలలో, గనులలో పోలింగ్ నిర్వహించిన అనంతరం, బ్యాలెట్ బాక్సులను సీఈఆర్ క్లబ్ కు తరలించి, అక్కడే ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో



ఇదేరోజు రాత్రి 7 గంటలకు ఓట్ల లెక్కింపు అనంతరం పోలింగ్ అధికారులు అధికారికంగా ఫలితాలను వెల్లడిస్తారు. ఈ సందర్భంగా పోలింగు అధికారులకు వారికి సంబంధించిన బుతులను కేటాయించి, బ్యాలెట్ బాక్స్ లతో పాటు ఓటింగ్ కు కావాల్సిన సామాగ్రిని పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్ పంపిణీ చేసి, వారు ఓటింగులో తీసుకోవలసిన జాగ్రత్తలను, సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి పద్మజ, మైత్రేయ భందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమం పై అధికారులకు అవగాహన

**సోన్,డిసెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం పై అధికారులకు మంగళవారం జెడ్పి డిప్యూటీ సీఈవో శంకర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం పై ప్రతి ఒక్క అధికారి అవగాహన కలిగి ఉండాలని, ఈ నెల 28 నుండి గ్రామాలలో అమలు చేసే 6 గ్యారంటీ పథకాలపై అర్హులైన లబ్దిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో పంచాయతీ సెక్రటరీలు 6 గ్యారంటీల కొరకు దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన



దరఖాస్తుదారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి ఆటంకాలు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఒక కుటుంబంలో ఎవరైతే రేషన్ కార్డును కలిగి ఉంటారో వారే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, దరఖాస్తు ఫారాన్ని రేషన్ కార్డు ఉన్నవారికి మాత్రమే ఇవ్వాలని పంచాయతీ సెక్రటరీలకు సూచనలు చేశారు. ఈ నెల 28 నుండి జరిగే ప్రజా పాలన గురించి, దరఖాస్తుల గురించి గ్రామాలలో దండోరా వేయించాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఈ ఆరు ఆరు గ్యారెంటీ ల కొరకు దరఖాస్తు చేసుకునే కార్యక్రమం ప్రతి నాలుగు నెలలకు ఒకసారి నిర్వహించబడుతుందన్నారు. అనంతరం ఎస్సై రవీందర్ మాట్లాడుతూ దరఖాస్తులు తీసుకునే సమయంలో ఎలాంటి అల్లర్లకు తావివ్వకుండా, అధికారులు సమన్వయంతో, ఓపికతో దరఖాస్తుదారులతో మాట్లాడాలని, ఏమైనా అల్లర్లు ఏర్పడితే వెంటనే పోలీస్ సిబ్బందికి సమాచారం అందివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివరాజ్, ఎంపీడీవో మోహన్ రెడ్డి, ఎంపీఓ కలీం, మండల వ్యవసాయ అధికారి వినోద్



కుమార్, ఎస్సై రవీందర్, మండల విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, ఐకెపి సిబ్బంది, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, మండల వ్యవసాయ అధికారులు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ దత్తాత్రేయ జయంతి మహోత్సవ వేడుకలు

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ ఏ- జోన్ సూపర్ బజార్ ఏరియాలో గల శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో మంగళవారం శ్రీ దత్తాత్రేయ జయంతి మహోత్సవ వేడుకలను ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించారు, శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ ప్రధాన అర్చకుడు గట్టు సుభాష్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం 5. 15 నిమిషాలకు కాగడ హారతి తో కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది, దంపతులతో లక్ష్మీ గణపతి దత్త



రుద్రహోమాం ఘనంగా నిర్వహించారు, మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ భగవంతుని కృపకు పాత్రులు అయినారు.

# 200 గ్రాముల గంజాయితో పట్టుబడ్డ యువకుడు

**మందమర్రి టౌన్, 26 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలో యువకుడి నుండి 200 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నామని మందమర్రి సిఐ మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తమ సిబ్బంది మంగళవారం మధ్యాహ్నం పట్టణంలోని హెచ్పి పెట్రోల్ బంక్ ఏరియాలో పెట్రోలింగ్ చేస్తుండగా మందమర్రి విద్యానగర్ కు చెందిన ఆవుల లాడెన్ అనే వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో అతన్ని పట్టుకుని విచారించగా అతను గత కొంత కాలంగా చంద్రపూర్ నుండి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి మందమర్రిలోని యువకులకు ఎక్కువ ధరకు విక్రయించడమే గాక అతను కూడా గంజాయి సేవిస్తున్నట్లు విచారణలో తేలిందని, పంచనామా నిర్వహించిన అనంతరం నిందుతున్ని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశామని తెలిపారు. పట్టణంలో యువకులు ఎవరైనా గంజాయి సేవించిన, గంజాయి సరఫరా చేసిన పిడి యాక్టు నమోదు చేసి, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై పి.చంద్ర కుమార్ మాట్లాడుతూ గంజాయి రవాణా గురించి గాని




సేవించే వారి గురించి గాని ఎవరికైన తెలిసిన యెడల ఇట్టి విషయాన్ని పోలీస్ వారికీ తెలపాలని, తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని ఎస్సై బరోసా ఇచ్చారు.